రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థులు

ఎంపికైనవిద్యార్థులతో జీహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి, పీడీ శ్రీనివాసులు,కోచ్‌లు

ధరూర్, డిసెంబర్ 20 : రాష్ట్ర స్థాయి తైక్వాండో కరాటే పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విద్యార్థులు మనోహర్, శివ(9వతరగతి) సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులు, కోచ్‌లు ప్రవీణ్‌కుమార్, రషీద్‌ను బుధవారం హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కోచ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో రెజ్లింగ్ పోటీలో ప్రథమ స్థానం

వీపనగండ్ల, డిసెంబర్ 20 : ఈ నెల 24న న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు.. మండల కేంద్రానికి చెందిన మధుగని రాముడు, పెద్ద లక్ష్మిల ప్రథమ కుమారుడు శశింద్ర ఎంపిక కావడంపై కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని జియాగూడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభను చాటి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ పొందాడు. ఈ నెల 24న న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభను చాటాలని స్థానికులు కోరారు.

రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక

వనపర్తి టౌన్, డిసెంబర్ 20: జిల్లాకేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో బుధవారం జూనియర్ అథ్లెటిక్ క్రీడాకారుల ఎంపికను నిర్వహించారు. కార్యక్రమానికి అథ్లెటిక్స్ కార్యదర్శి వాకిటి శ్రీధర్, డాక్టర్ మురళీధర్, బోలమోని నర్సింహులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు 350 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులు జాతీయ జట్టుకు ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, కౌన్సిలర్లు పుట్టపాగల మహేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు షంషీర్, కురుమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, తిరుపతి, యశోద, కవిత, ఝాన్సీ, రాంచందర్ ఉన్నారు.

క్రీడాకారులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న వాకిటి శ్రీధర్

గిడ్డంగుల వినియోగంపై రైతులకు అవగాహన

మదనాపురం, డిసెంబర్ 20 : మదనాపురం కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సహకారంతో రైతులకు జాతీయ గిడ్డంగుల వినియోగాలు, పంట నిల్వలో వ్యాపించే చీడ పీడలపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ ఐపీహెచ్ఎం డైరెక్టర్ మరియాదాస్ హాజరై మాటాడుతూ ప్రభుత్వం గ్రామీణ గిడ్డంగు పథకం వినియోగం, వాటివల్ల రైతులకు కలిగే లాభాలు, ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఎన్ఐపీహెచ్ఎం శాస్త్రవేత్త అనిల్‌కుమార్, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. ధాన్యం నిల్వలో పక్షులు, ఎలుకలు వాటి సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే హెడ్ దాదాసాహెబ్ ఖోగరే, శాస్త్రవేత్త సురేశ్‌కుమార్, కేవీకే, మదనాపురం గిడ్డంగుల అధికారులు, కొత్తపల్లి, నెల్విడి, కనిమెట్ట, పామిరెడ్డిపల్లి, మెంటపల్లి, రాయినిపేట తండాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

వనపర్తి,డిసెంబర్ 20 : కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్సియల్ శిక్షణను రాంకీ ఫౌండేషన్, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేస్తున్నట్లు రాంకీ ఫౌండేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి, పరావస్తు క్రియేటివ్ కో ఆర్డినేటర్ భాస్కర్ బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. సాయిధ బలగాల నియామానికి కేంద్ర ప్రభుత్వం 25వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని, 10వతరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 23 ఏండ్లలోపు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు శిక్షణ పొందేందుకు రాంకీ ఫౌండేషన్, పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు హాజరుకావాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఫేస్ బుక్ పేజీలోనే లింక్ ద్వారా ఈ నెల 21వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సమాచారం కోసం www.paravastu.org లేదా paravastu creative foundation face book page సంప్రదించాలని సూచించారు. వివరాలకు ఫోన్ నెం 9948005116,9791973794లకు అడిగితెలు సుకోవాలన్నారు.

తెలుగు సాహిత్య కళా ఉత్సవాల్లో ప్రతిభ

వనపర్తి టౌన్, డిసెంబర్ 20: జిల్లాకేంద్రంలోని బండారు నగర్‌కు చెందిన ఖాజా మోహినుద్దీన్ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల్లో ప్రతిభను చాటారు. తాడేపల్లిగూడెం కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవాల్లో పాల్గొని ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

47మందిపై కేసు నమోదు

గద్వాల అర్బన్, డిసెంబర్ 20 : పోలీసుల అనుమతి లేకుండా ధర్నా నిర్వహించిన 40 మందిపై కేసు నమోదు చేసినట్లు గద్వాల టౌన్ ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆయన కథనం ప్రకారం ఎర్రవల్లి మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన గ్రామస్తులు రేషన్ డీలర్ అక్రమాలకు పాల్పడుతున్నారని, రేషన్ దుకాణానికి వచ్చే వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని అతడిని తక్షణమే సస్పెండ్ చేయాలని బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ప్రధాన రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యను ఏర్పడింది. ఈ క్రమంలో శాంతిభద్రతకు భంగం కల్గించినందుకు 47మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC మెమో పోయినది
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా **మూడావత్ స్నేహ** S/o **క్రాంతికుమార్** R/o అంకిరోనిపల్లి గ్రామం, అచ్చంపేట మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా తేది:17-12-2023 నాడు హైదరాబాద్ నుండి అచ్చంపేటకు RTC బస్సులో ప్రయాణం చేయు క్రమంలో నా యొక్క ఒరిజినల్ **SSC మెమో** పోయినది. ఎవరికైన దొరికితే సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు.
Cell: 7601056816

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

• కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి,డిసెంబర్ 20 : జిల్లాలోని కో ఆపరేటివ్ సొసైటీలను ఆర్థిక బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని కో ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం అంశంపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గ్రామస్థాయి వరకు సహకార సంస్థల బలోపేతానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున కృషిచేస్తున్నాయన్నారు. వ్యవసాయ అనుబంధ సంఘాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు పాడి, మత్స్య రంగాలు సహకార సంఘాల ద్వారా స్వయం సమృద్ధి, జిల్లాలో పాల ఉత్పత్తి పెంచడానికి మేలురకమైన బర్రెలు, ఆవుల పోషణ, పునరుత్పత్తిపై రైతులకు అవగాహన, సహకార కార్యక్రమాలు చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు.

ప్రైవేట్ దవాఖాన, స్కానింగ్‌ల పై నిఘా పెంచాలి

జిల్లాలోని ప్రైవేట్ దవాఖాన, స్కానింగ్ సెంటర్లపై వైద్యాధికారులు నిఘా పెంచాలని కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్ ఆదేశించారు. ఈ సందర్భంగా బేటి బచావో, బేటి పడావో, పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌పై జిల్లా వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ దవాఖానలు, స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనలకు లోబడి లేని దవాఖానలు, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. మహిళ సమాఖ్య సభ్యులతో కలిసి పీసీపీఎన్‌డీటీ యాక్ట్(గర్భస్త పూర్వ లింగ నిర్ధారణ) చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో కళాజాత బృందాలను ఉపయోగించుకొని అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో రామమహేశ్వర్‌రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి రఘునాథరావు, వ్యవసాయశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, ఉద్యావన శాఖ అధికారి సురేశ్, మత్స్య శాఖ అధికారి రెహమన్, డీఆర్డీవో నర్సింహులు, డీపీవో సురేశ్, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, ఐఎంఏ అధ్యక్షుడు జిల్లా వైద్యాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు మహిళ ను అప్పగించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : గుజరాత్ రాష్ట్రానికి చెందిన జీజీ తటిల్‌ను కుటుంబ సభ్యులకు అప్పగించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సఖి నిర్వాహకులకు సూచించారు. జిల్లా కేంద్రంలో మతి స్థిమిత్తం కోల్పోయి తిరుగుతున్న జీజీ తటిల్‌ను సఖి నిర్వాహకులు దవాఖానలో చికిత్స అందించారు. మతిస్థిమిత్తం కోల్పోవడంతో సికింద్రాబాద్‌లోని హోంలో ఉంచి మెరుగైన వైద్యం కోసం ఎర్రగడ్డ మానసిక వైద్య శాలలో చికిత్స అందించడంతో మహిళ కోలుకున్నదని, ఆ మహిళ చెప్పిన వివరాల మేరకు వనపర్తి సఖి కేంద్రానికి తీసుకొచ్చామని సఖి నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమె చెప్పి సమాచారం మేరకు మెరుగైన వైద్యం అందించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అదికారి రామ మహేశ్వర్‌రెడ్డి, సఖి నిర్వాహకులు చెన్నమ్మ ధామస్, కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమీక్షలో మాట్లాడుతున్నకలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

గద్వాల,డిసెంబర్20 : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీసీ నిర్వహించగా కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు,అపూర్వచౌహాన్ పాల్గొన్నారు. ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి ఫారం-6,7,8 పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలని ఓటర్ల జాబితా నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు.జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 ఏండ్లు వయస్సు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఆరోపణలు కాదు పచ్చి అబద్ధాలు

• మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి, డిసెంబర్ 20 : ప్రతిపక్ష నాయకుల చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవని, అన్ని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్‌పై చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 137/బీ సర్వే నెంబర్‌లో ప్లాట్‌లో వచ్చి ఆరోపణలపై అక్టోబర్ నెలలోనే యజమాని ఎలిశెట్టి శ్రీనివాసులుపై నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని బిల్డింగ్ ప్లానర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి తప్పుడు ఆధారాలతో బిల్డింగ్ పర్మిషన్, ప్లాన్లు చేస్తే లైసెన్స్‌లు రద్దు చేయిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. బిల్డింగ్ అనుమతి కోసం దరఖాస్తుదారులు నేరుగా టీఎస్ బీపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటారని, వాటికి మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానర్స్ ఆధీనంలోనే అనుమతులు ఇస్తారని, ఇందులో మున్సిపల్ కౌన్సిల్ జోక్యం ఉండదని తెలిపారు. అదేవిధంగా విజయ ఆయిల్ పాం లీజ్ తమకు సంబంధించిది కాదని, అది టీఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థ ద్వారా ఆ స్థలాన్ని సంస్థ లీజ్ తీసుకున్నారని, దానిలో తమకు ఎటువంటి జోక్యం లేదని, కేవలం రిటైలర్‌గా తమ కుటుంబ సభ్యులు ఓ ట్రేడ్ లైసెన్స్ ద్వారా దానిని తీసుకున్నామే తప్పా ఆ స్థలాన్ని 30ఏండ్లు తాము లీజ్ తీసుకున్నామని ఆసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కేవలం మూడేండ్లు మాత్రమే కంపెనీ రిటైలర్‌గా ఉంటుందన్నారు. అలాగే పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట ఉన్న మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేస్తున్న రేకుల దుకాణాలను పూర్తి కాకుండానే ఎవరికో ధారదత్తం చేసారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏదో విధంగా పేపర్లో కనబడాలన్న ఆలోచనలతో ప్రెస్ మీట్లు పెట్టుకుంటూ ఎవరు ఏమి మాట్లాడుతున్నారో మీకు,మీ నాయకులకే తెలవడం లేదని ఎద్దేవా చేశారు. మీరు చేసిన ఆరోపణల్లో నిజాలు లేవని, మేము ప్రతి దానికి ఆధారాలు చూపిస్తామని, మీరే టైం, స్థలం చెప్పితే ప్రజల ముందర పెట్టుతామన్నారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, బీఆర్ఎస్ నాయకులు జహంగీర్, స్టార్ రహీం, యుగేందర్‌రెడ్డి, మందరాము తదితరులు పాల్గొన్నారు.

వివరాలను చూపిస్తున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

పకడ్బందీగా అమలు చేయాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 20 : ఫంక్షన్ వర్టికల్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా స్టేషన్ రైటర్ వర్టికల్ ఇన్‌చార్జి శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్లతో బుధవారం వర్టికల్ సమావేశాన్ని, శిక్షణను ఎస్పీ రక్షితామూర్తి ఆదేశానుసారం జిల్లా స్టేషన్ రైటర్ వర్టికల్ ఇన్‌చార్జి ఎస్సై సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లలో స్టేషన్ రైటర్లు వృత్తిపై విధేయత , క్రమశిక్షణ, నిబద్ధత కలిగి ఉండాలన్నారు. స్టేషన్ రైటర్లు పోలీస్‌స్టేషన్ స్థాయిలో పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడంలో కీలక పాత్ర వహించాలని, పోలీస్‌స్టేషన్లలో 5ఎస్ విధానం అమలులో స్టేషన్ రైటర్లు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. రికార్డులు , సర్క్యూలర్ నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎస్‌హెచ్‌వోల ఆదేశాల మేరకు అవసరమైన సమాచారాలు, నివేదికలు సకాలంలో సంబంధిత అధికారులకు పంపించాలని ఆదేశించారు. సమావేవంలో డీఈఆర్‌బీ సిబ్బంది ఈశ్వర్, జిల్లా పోలీస్‌స్టేషన్ రైటర్లు ఉన్నారు.

పుస్తక పఠనంపై శ్రద్ధపెట్టాలి

గద్వాలటౌన్, డిసెంబర్ 20 : విద్యార్థులు పుస్తకపఠనంపై శ్రద్ధ పెట్టాలని అప్పుడే చదువులో రాణిస్తారని విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ ఏస్తెరురాణి సూచించారు. జిల్లా ఏర్పాటైన తరువాత తొలిసారిగా ఎస్సీ బాధ్యతలు చేపట్టిన విజయ్‌కుమార్ జిల్లా కేంద్రంలోని చింతలపేట పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన బుధవారం పుస్తకాలను పాఠశాలకు పంపించారు. ఈ పుస్తకాలను ఏస్తెరురాణి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శేషు, అగస్టిన్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్డు పనులు

వనపర్తి, డిసెంబర్ 20 : పట్టణంలోని 28వ వార్డులో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో మంజూరైన నిధులతో బుధవారం సీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు కౌన్సిలర్ మంజులాగోపాల్ యాదవ్ తెలిపారు. 28వార్డులో రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదురగా వీధిలో సీసీ రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు కొండారెడ్డి, సత్యనారాయణ, తిరుపతిరెడ్డి, అజయ్‌కుమార్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

వనపర్తి రూరల్, డిసెంబర్ 20 : మండలంలోని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వేణుకుమార్ జాతీయ స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలకు ఎంపిక య్యాడు. నారాయణపేట జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన వేణుకుమార్ జాతీయస్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ఉపాధ్యాయుడు గణేశ్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో పీఈటీ శేఖర్, సర్పంచ్ భాను ప్రకాశ్, ఎస్ఎంసీ చైర్మన్ సాయిబాబా ఉన్నారు.

నేడు జిల్లాస్థాయి పోటీలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 20: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు ఈ నెల 21వ తేదీన సృజన ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలతో పెబ్బేర్ బాలికల పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌కు సంబంధించిన విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ పోటీల పర్యవేక్షణకు న్యాయ నిర్ణేతగా, పరిశ్రమల నిపుణుడు ఎలక్ట్రానిక్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక విద్యావేత్త వ్యవహరించనున్నట్లు తెలిపారు.

అడ్డం వేస్తున్నారు..!

• ప్లాట్లు పంపిణీ చేయకుండా జాప్యం
• పాలకుల వ్యవహారంతోనే అడ్డంకులు
• నష్టపోతున్నామంటున్న లబ్ధిదారులు

గద్వాల అర్బన్, డిసెంబర్ 20 : ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పాటు పడాల్సిన పాలకులే అడ్డం సృష్టిస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్న ఘటన ధరూర్ మండలంలో రేవులపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. గతంలో రేవులపల్లి గ్రామం ముంపునకు గురికావడంతో అప్పటి ప్రభుత్వం ఆర్ఆర్ సెంటర్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు సురక్షతమైన ప్రదేశాన్ని ఎంపిక చేసి అక్కడ ప్లాట్లు ఇవ్వడానికి చర్యలు చేపట్టింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ముంపునకు గురైన వారిని గుర్తించి వారికి ప్లాట్ ఇచ్చేందుకు సిద్ధమై 376ప్లాట్లలో 62మందికి ప్లాట్లు ఇచ్చారు.

అయితే ఎన్నికల సమయంలో ప్లాట్లు ఎలా పంపిణీ చేస్తారని అధికారులకు అడు తగలడంతో మిగతా ప్లాట్ల పంపిణీ నిలిపివేశారని ఆరోపణలు వినబడుతున్నాయి. ప్రస్తుత పాలకుల వ్యవహరంతోనే తమ ప్లాట్లు ఇవ్వకుండా అడ్డం తగులుతున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం సా మాన్యులను ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే తమకు కేటాయించిన ప్లాట్లను పంపిణీ చేయాలని, లేకపోతే నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు..

గతంలో ప్లాట్లు పంపిణీ చేసే క్రమంలో ఎన్నికలు రావడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే నిలిపివేశాం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచాం. ఇప్పటికే కలెక్టర్‌కు వివరించాం.. కలెక్టర్ ఆదేశాల మేరకు..త్వరలో ప్లాట్ల పంపిణీ చేపడుతాం. ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పంపిణీ చేపడుతాం..

–వహీదా, తాసిల్దార్, ధరూర్

టీ-నేతన్న యాప్‌లో వివరాలు నమోదు చేయాలి

గద్వాల అర్బన్, డిసెంబర్ 20 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను దృష్టిలో ఉంచుకొని టీ-నేతన్న యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఈ యాప్‌లో చేనేత కార్మికులు తమ యొక్క వివరాలు పొందుపర్చాలని జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. టీ-నేతన్న యాప్ అడిగిన ప్రశ్నలకు పూర్తి స్థాయిలో జవాబులు నింపి నమోదు చేయాలన్నారు. ఈనెల 30వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. యాప్‌లో వివరాలు తప్పుగా నమోదు చేస్తే జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

అదనపు కట్నం వేధింపులకు గృహిణి ఆత్మహత్య

వడ్డేపల్లి, డిసెంబర్ 20: అదనపు కట్నం వేధింపులతో గృహిణి మృతిచెందిన ఘటన తిమ్మాజిపల్లెలో చోటుచేసుకున్నది. శాంతి నగర్ ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. మల్దకల్ మండలం నీలిపల్లికి చెందిన సరస్వతిని వడ్డేపల్లి మండలంలోని తిమ్మాజిపల్లెకు చెందిన రుక్కయ్యతో 2018లో పెండ్లి చేశారు. వీరికి కుమారుడు, కూతురు ఉన్నారు. వరకట్నం కింద బంగారం, నగదును ముట్టజెప్పారు. మొదట్లో బాగానే ఉన్నప్పటికీ కొన్నినెలల నుంచి అదనపు కట్నం కోసం కోడలు సరస్వతిని(25) అత్త రాఘవేంద్రమ్మ అలియాస్ పద్మమ్మ, భర్త రుక్కయ్య శారీరకంగా, మానసికంగా వేధించేవారు. అత్తింటి వేధింపులను తట్టుకోలేక సరస్వతి మంగళవారం ఉదయం పురుగుల మందుతాగింది. చికిత్స నిమిత్తం కర్నూలు దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతిచెందింది. మృతురాలి తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు మృతురాలి అత్త, భర్తపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో 20 మేకపిల్లలు మృతి

పెద్దమందడి, డిసెంబర్ 20 : వీధి కుక్కల దాడిలో 20 మేకపిల్లలు మృతిచెందిన ఘటన మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం మేరకు గ్రామానికి చెందిన గొల్ల వెంకటన్నకు చెందిన చిన్న మేక పిల్లలను ఇంటి వద్ద ఉన్న దొడ్డిలో ఉంచి పెద్ద మేకలను రోజువారీగా అడవ